## ఒకే ఫ్రేమ్‌లో జంట



సినిమా : బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని ఈ క్రమంలోనే ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు.

## డీప్ ఫేక్ వీడియో



'లగ్గం' సినిమాతో బ్యూటీ ప్రగ్యా నగ్రా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆమె పేరు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతోంది. దీనికి కారణం ఓ ప్రైవేట్ వీడియో ఆన్‌లైన్‌లో లీక్ అవడమే. అది ఆమెదేనని కొందరు చెబుతున్నారు. ఆ వీడియోలో ప్రగ్య.. ఓ వ్యక్తితో ఏకాంతంగా ఉన్నారు. ఆ వ్యక్తి ఆమె ప్రియుడేనని చెబుతున్నారు. అయితే ఇటీవలి కాలంలో డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువైపోతున్నాయి. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జాన్వీ కౌంటర్



జాన్వీకపూర్ పుష్ప2 కోసం ఒకరికి కౌంటర్ ఇవ్వక తప్పలేదు. ఏ విషయంలో అనే సందేహమా? విషయానికొస్తే.. పుష్ప 2 ది రూల్ కోసం అన్ని తెరలను ముందే రిజర్వ్ చేశారు. ఇంటర్ స్టెల్లార్ మూవీ పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 6 ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకంగా ఐమాక్స్ స్క్రీన్లలో రీ రిలీజ్ చేశారు. కానీ ఇండియాలో జరగలేదు. ఇది కొందరు మేధావులైన మూవీ లవర్స్ కి కోపం తెప్పించింది. అదేంటి ఇంటర్ స్టెల్లార్ ని నిర్లక్ష్యం చేసినందుకు ఇండియాకి సినిమా తీసే అర్హత లేదనే స్థాయిలో ఒక పేరున్న మీమ్ పేజీ పోస్ట్ చేసింది. దీనిపై జాన్వీ కపూర్ స్పందించింది. పుష్ప 2 కూడా సినిమానే, వెస్ట్ ని పొగడాలనే ఉద్దేశంతో మనల్ని మనం మనం తక్కువ చేసుకోవడం ఎందుకంది ఈ అమ్మడు.

## సహజ సన్నివేశాల కోసమే..



సంజయ్ లీలా భన్సాలీ డ్రీమ్ ప్రాజెక్ట్ 'హీరామండి: డైమండ్ బజార్'. మనీషా కొయిరాలా, అదితి రావు హైదరీ, సోనాక్షి సిన్హా, రిచా చద్దా తదితరులు నటించారు. అదితి ఈ వెబ్ సిరీస్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "హీరామండి షూటింగ్ సమయంలో నేను ఎన్నో నిద్రలేని రాత్రులను గడపాల్సి వచ్చింది. కొన్ని భావోద్వేగ సన్నివేశాల షూటింగ్ సమయంలో సంజయ్ నన్ను ఒకరోజంతా భోజనం చేయనివ్వలేదు. సన్నివేశాలు సహజంగా రావడం కోసం అలా చేశారు. ఆకలితో ఉండటం నాకు చాలా సహాయపడింది. ఆయా సన్నివేశాలు చాలా సహజంగా వచ్చాయి" అని అదితి వెల్లడించారు.